విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 12 జులై 2025 పేజీలు : 7 వేల : 2.00


## బీఆర్ఎస్ ను ఓడగొట్టి తప్పు చేసినమని

# ప్రజలు బాధపడుతుండ్రు




కాంగ్రెస్ పార్టీ బిర్యానీ పెద్తదని ఆశపడి కేసీఆర్ పెట్టే అన్నం పోగొట్టుకున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ను ఓడించి తప్పు చేశామని బాధపడుతున్నారని, నాయకుడి విలువ తెలియాలంటే ప్రతినాయకుడు ఉండాలని అన్నారు. ఇవాళ ఖమ్మంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ను ఓడించినందుకు ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారని అన్నారు. మన దేశంలో రీకాల్ వ్యవస్థ లేదని, రేవంత్ లాంటి మోసగించే నేతలుంటారని ఆనాడు అంబేద్కర్ ఊహించలేదని, అందుకే రాజ్యాంగంలో రీకాల్ అనేది పెట్టలేదని అన్నారు.గుర్రం విలువ తెలియాలంటే గాడిద ఉండాలని, కేసీఆర్ అన్నం పెడుతుంటే రేవంత్ బిర్యానీ పెడతాడనుకొని ప్రజలు ఓట్లేశారని, కానీ మోసం చేశాడని అన్నారు. కొత్త ఒక వింత, పాత ఒక రోత అన్నట్టుగా భావించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అడ్డగోలు హామీలను నమ్మి ఓట్లేస్తే మోసం చేశారని ఆరోపించారు. సరైన నాయకత్వం ఉంటేనే పాలన సజావుగా పాలన సాగుతుందని, ఎవరిని పడితే వారిని గెలిపిస్తే ఇట్లాగే మోసపోతామని అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీకి వంద సీట్లు పక్కాగా వస్తాయని చెప్పారు. ఖమ్మంలో ఎన్నికలు పెడితే అన్నీ సీట్లలో బీఆర్ఎస్ గెలుస్తుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని, పంచాయతీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్, కార్పొరేటర్ స్థానాల్లో క్లీన్ స్వీప్ చేయాలని అన్నారు.

# మంచిర్యాల జిల్లాలో ఏసీబీ ట్రాప్

## రూ.30 వేలు లంచం తీసుకుంటూ బుక్కైన లేబర్ ఆఫీసర్




అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు వరుస దాడులు చేస్తూ లంచగొండుల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాడులు చేస్తూ పట్టుకుంటున్నారు.ఏసీబీ అధికారులు ఎన్ని దాడులు చేసినా కొందరి తీరు మారటం లేదు. లంచం డిమాండ్ చేస్తూ సామాన్యులను వేధిస్తూనే ఉన్నారు. దాడులు చేస్తున్నది మా ఆఫీస్ పైన కాదు కదా అన్నట్లు వ్యవహరిస్తున్నారు.శుక్రవారం (జులై 18) మంచిర్యాల జిల్లాలో ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి లంచం తీసుకుంటున్న అధికారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సహాయ కార్మిక అధికారి కార్యాలయం పై ఏసీబీ అధికారుల దాడి చేశారు. లంచం తీసుకుంటున్న అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఓ మహిళ నుంచి రూ. 30 వేలు లంచం తీసుకుంటుండగా బెల్లంపల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుకన్యను పట్టుకున్నారు ఏసీబీ అధికారులు.అంతకు ముందు గురువారం (జులై 17) రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మెరుపుదాడులు చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్, మెదక్ జిల్లా సదాశివపేట్, మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ఎస్ఆర్వో కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ మేరకు ఏసీబీ డీజీ విజయ్‌కుమార్ ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు.బీబీనగర్ ఎస్ఆర్వో కార్యాలయంలో తనిఖీల్లో లెక్కల్లో చూపని రూ.61,430 స్వాధీనం చేసుకోవడంతో పాటు కార్యాలయ ఆవరణలో 12 మంది అనధికారిక డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేటు వ్యక్తులను గుర్తించి 93 రిజిస్టర్డ్ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. జడ్జర్ల ఎస్ఆర్వోలో రూ.30,900 నగదు, 20 రిజిస్టర్డ్ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుని11 మంది అనధికారిక వ్యక్తులను గుర్తించినట్టు తెలిపారు.సదాశివపేట్ ఎస్ఆర్వోలో రూ.5,500 లెక్కల్లో చూపని డబ్బుతో పాటు 9 మంది ప్రైవేటు వ్యక్తులను గుర్తించారు. 39 రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. అన్ని కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదని, సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని పేర్కొన్నారు. అన్ని అకవతవకలపై తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్టు ఏసీబీ డీజీ విజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఆ మరుసటి రోజే మంచిర్యాల జిల్లాలో రూ.30 వేలు లంచం తీసుకుంటూ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పట్టుబడటం గమనార్హం.

## మహిళ చనిపోతే ఆమె అప్పుల్లో

# రెండు లక్షలు మాఫీ మంత్రి సీతక్క




తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆడబిడ్డలందరినీ కోటీశ్వరులను చేయాలని సీఎం రేవంత్ సంకల్పంతో ఉన్నారని అన్నారు మంత్రి సీతక్క. అందులో భాగంగా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు.మహిళా సంఘం లో వుండటం వల్ల వడ్డీ లేకుండానే బ్యాంకు ల ద్వారా రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఒకవేళ మహిళ చనిపోతే ఆమె పేరున ఉన్న అప్పుల్లో రూ. 2 లక్షలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు.మహిళా సంఘం అంటేనే వ్యాపారం చేయాలని.. మహిళా సంఘాల ద్వారా వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు మంత్రి సీతక్క. 60 ఏళ్లు దాటినా కూడా మహిళా సంఘం లో చేర్పిస్తున్నామని అన్నారు. రూ.300 కోట్లు వెచ్చించి మహిళలు తయారు చేసిన వస్తువులను అమ్ముకోవడం కోసం హైదరాబాద్ లో షాప్ లు తెరిపించినట్లు చెప్పారు. గోదాంలు , మిల్లులు,పెట్రోల్ బంక్ లు, కోళ్ల ఫామ్ లు ఇంకా చాలా మహిళా సంఘాలకు ఇస్తున్నామని అన్నారు. ఇందిర మహిళా శక్తి వంట.. అమ్మ చేతి వంట అని అన్నారు.ఆడవాళ్లు లేకుంటే సమాజం లేదని.. ఆడవాళ్ల లో ఉక్కు మహిళా ఇందిరమ్మ అని అన్నారు. ఒక మహిళ అయినటువంటి ఇందిరమ్మ అప్పుడే పాకిస్థాన్ ను గజ గజ వణికించిందని కొనియాడారు. పేదరికం వుండొద్దు అంటే మహిళల చేతిలో డబ్బులు ఉండాలని అన్నారు మంత్రి సీతక్క. ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇవ్వడమే కాకుండా ఆ ఇంటికి మహిళను ఓనర్ ను చేస్తున్నామని అన్నారు.

## మహిళా సమస్యల పరిష్కార వేదిక శుక్రవారం సభ



**–కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**

కరీంనగర్ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ నగర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభ ద్వారా మహిళల హక్కులు, చట్టాలు వారికి ఉన్న సదుపాయాలు, సౌకర్యాలను అధికారులు తెలియజేస్తారని అన్నారు. మహిళలకు ఉన్న ప్రభుత్వ పథకాల గురించి కూడా విషయాలను ఇక్కడ అధికారులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు శుక్రవారం సభలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తారని పేర్కొన్నారు. ప్రతి నెలా బిపి, షుగర్ మాత్రలు అవసరమయ్యేవారు శుక్రవారం సభలో ఏర్పాటు చేసే మెడికల్ క్యాంపులో ఉచితంగా పొందవచ్చని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, 40 రకాల పరీక్షలను ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ఈ పరీక్షల్లో ముందుగానే గుర్తించి నయం చేయవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం పొందాలని, అవసరమైతే వ్యాధి తీవ్రతను బట్టి ప్రైవేట్ ఆసుపత్రికి రిఫర్ చేసి పది లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని, అక్కడ బలవర్ధకమైన ఆహారంతో పాటు చక్కటి పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.అనంతరం అంగన్వాడి చిన్నారులకు డ్రాయింగ్ బుక్స్, పలకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీఎంహెచ్ఓ సుధా, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, సిడిపిఓ సబిత, అధికారులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## హైదరాబాద్‌లో వర్షానికి జనం అతలాకుతలం

# భారీగా ట్రాఫిక్ జామ్




హైదరాబాద్ శుక్రవారం మధ్యాహ్నం నుంచి దంచి కొట్టిన భారీ వర్షం. నగరాన్ని అతలాకుతలం చేసేసింది. రోడ్లపైకి భారీగా వరద నీరు చేరింది. దీంతో పలువురు వరద నీటిలో చిక్కుకున్నారు.కొత్తగూడ ఫ్లై ఓవర్‌పై నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌ను మళ్లిచారు. పలుచోట్ల ఫ్లై ఓవర్లు వాహనాలతో నిండిపోయాయి. భారీ వర్షం కారణంగా ఐటీ సెక్టార్‌లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.నగరంలో రెండు గంటలపాటు వర్షానికి ఐటీ ఏరియా అతలాకుతలమైంది. గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, బయోడైవర్సిటీ, రాయదుర్గంలో భారీగా ట్రాఫిక్ ఏర్పడింది. ఈ రాత్రికి భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని.. యాద్రాది, భువనగిరి జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.హైదరాబాద్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ అయ్యింది. భారీ వర్షానికి సికిందరాబాద్‌లో 'పైగా' కాలనీ నీటమునిగింది. కాలనీలో ఉన్న ఇళ్లలోకి వరద నీరు భారీగా చేరింది. కొన్ని పరిశ్రమలు, షోరూమ్ ఉద్యోగులు వరద నీటిలో చిక్కుకున్నారు. అత్యధికంగా మారేడ్‌పల్లిలో 11.2 సెం.మీ వర్షపాతం నమోదైంది. బాలానగర్ 11, ఉప్పల్‌లో 10.5, మల్కాజ్‌గిరిలో 9.7, ఇబ్రహీంపట్నంలో 9.6, బండ్లగూడలో 9.5, ముషీరాబాద్‌లో 8.9, అంబర్‌పేట్‌లో 8.4, దుండిగల్ 8.3 సెం.మీ వర్షపాతం నమోదైంది.

## బండి సంజయ్ ని కలిసిన బీజేఎం మండల అధ్యక్షుడు చందుర్తి మోత్కుపల్లి రాజశేఖర్



**వేములవాడ , జూలై 18 (మన వార్త ప్రతినిధి నందు రావు)** కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని బీజేవైఎం మండల అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్ చందుర్తి మండల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు గురించి మర్యాదపూర్వకంగా కోరనైనది ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొ కి లేవిజేందర్, మండల ప్రధాన కార్యదర్శి మరి మల్లేశం, ఉపాధ్యక్షులు లోకోజ్ సతీష్, కార్యదర్శి తిరుమలరెడ్డి ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు చిలుముల హనుమయ్య, చారి సీనియర్ నాయకులు పత్తిపాక శ్రీనివాస్, తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

### వేములవాడ పట్టణ సెల్ పాయింట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ఆషాఢ మాస వనభోజనాలు ఘనంగా నిర్వహణ




**-పట్టణ సెల్ పాయింట్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌటపల్లి వెంకటేష్...**

**వేములవాడ , జూలై 18 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ పట్టణ సెల్ పాయింట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని వనభోజన కార్యక్రమం వైభవంగా జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు చౌటపల్లి వెంకటేష్ నేతృత్వంలో యజమానులు నిర్మల్ జిల్లా అడెల్లి పోచమ్మ ఆలయం వద్దకు బస్సులో బయలుదేరారు.ప్రారంభానికి ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అధ్యక్షుడు కొబ్బరికాయ కొట్టి బస్సును ప్రారంభించారు. సభ్యులందరూ ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛమైన వాతావరణంలో ఆటపాటలతో ఆనందంగా వనభోజనాలు సాగించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ, సెల్ పాయింట్ యజమానుల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తం అని, రోజు తీవ్ర ఒత్తిడితో ఉన్న మనస్సుకు మానసిక ఉల్లాసం ప్రశాంతత కోసం ప్రతియేటా నిర్వాహకుల సహకారంతో వనభోజనాలు నిర్వహిస్తాం,అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ సెల్ పాయింట్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ



**మల్యాల, జులై 18(మన వార్త ప్రతినిధి)**

స్థానిక సంస్థల ఎన్నికల సన్నాక సమావేశంలో భాగంగా శుక్రవారం మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, వెలుమ లక్ష్మారెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోయి, పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శనిగరం తిరుపతి, మాజీ ఎంపీపీ రవి, నులుగొండ సురేష్, చేట్టిపల్లి నరేష్, చిట్యం భూమన్న, శ్యాంసుందర్, మహిపాల్ రావు, బండి రవిగౌడ్, కొట్టేపల్లి బాబు, ఎండి ఇమామ్, నల్ల తిరుపతిరెడ్డి, కోరే రెడ్డి, లచ్చన్న, రాజన్న, బక్కనగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పించిన న్యాయమూర్తి



**జహీరాబాద్, జులై 18 (మన వార్త):** జహీరాబాద్ పట్టణంలోని షెడ్యూల్డు కులాల బాలికల వసతి గృహం లో మండల లీగల్ సర్వీసెస్ కమిటి జహీరాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి కవిత దేవి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమ శిక్షణతో, పెద్దలను గౌరవిస్తూ, చక్కగా చదువుకోవాలని, చదువు తో పాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్య జీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురైతే, వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు. కార్యక్రమం లో బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయం పై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, తోటి వారికి తెలియజెప్పాలని సూచించారు. బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ కు కానీ, పోలీస్ అధికారికి, మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో, లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతా యని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన చంద్రశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ , జూలై 18 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ పట్టణంలోని జాత్రా గ్రౌండ్ ఏరియాకు చెందిన "ముక్తికాంత చంద్రశేఖర్" (38) ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి చిత్రపటానికి పూలు వేసి, నివాళులర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి %డ% అశోక్,నాగేష్,నాగరాజు,దేవరాజు, శీలం విజయ్ యాదవ్ తదితరులు.

## అవినీతి పాలనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు



**కొడిమ్యాల:జులై 18 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన, కొడిమ్యాల మండల కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం కొడిమ్యాల మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఆయంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని, ప్రజలకు వివరించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని, గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు.వార్డు మెంబర్ నుండి ఎంపీపీ,, జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని తెలిపారు తాజా మాజీ పునుగోటి కృష్ణారావ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండానే ఎగరబోతుందని జోస్యం చెప్పారు.అందరం సమిష్టికృషితో అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు.

## ఉపాధ్యాయుడిగా విద్యాబోధన చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**నార్సింగి జూలై 18 (మన వార్త ప్రతినిధి నరేందర్)** పాఠశాలలకు కళాశాలలకు విద్యార్థులను పంపించి హాజరు శాతం పెంచి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం నార్సింగి మండల కేంద్రంలో కలెక్టర్ పర్యటించి జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలను, వల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, ఫ్రైడే డ్రై డే కార్యక్రమ నిర్వహణను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతుందని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుకునే విద్యార్థులను తప్పనిసరిగా బడికి పంపించి నూరు శాతం హాజరు శాతమే లక్ష్యంగా పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు బాసటగా నిలవాలన్నారు. తల్లిదండ్రులు పండుగలని వ్యవసాయ పనులని పిల్లలను బడికి వెళ్లకుండా మాన్పించడం వల్ల హాజరు కోల్పోవడంతో పాటు పాఠాలలో వెనుకబడి విద్యలో వెనుకబాటు తనం కనపడుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ మార్కులే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. మెరుగైన వసతులు, నాణ్యమైన గుణాత్మక విద్య ను అందిస్తున్నామన్నారు10వ తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత శాతం తీసుకురావడం జరిగిందని, ఇంటర్లో డ్రాప్ అవుట్లు కారణంగా పర్సంటేజీలో వెనుకబడి ఉన్నామన్నారు. రానున్న రోజుల్లో ఉత్తమ పర్సంటేజ్ లక్ష్యంగా ముందుకుపోతున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు శాతం పెంచడంలో తల్లిదండ్రులు, చదువులు చెప్పే గురువులు తోడ్పాటు నందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అనంతరం వల్లూరు గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను పరిశీలిస్తూ సాధ్యమైనంత తొందరగా ఇండ్లు నిర్మించుకోవాలని దశలవారీగా బిల్లులు అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులు అకౌంట్లో డబ్బులు జమ అవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమ అమలు తీరును స్వయంగా పరిశీలించి ప్రాంతాల్లో డ్రై డే కార్యక్రమం నిర్వహించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాను పరిశీలించారు. వైద్య ఆరోగ్య శాఖ, అధికారులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని, స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానికంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సినీతార నిధి అగర్వాల్ ఆల్వాల్‌లో సందడి అనుటెక్స్ షాపింగ్ మాల్ ప్రారంభం..



**మల్కాజిగిరి జిల్లా, జూలై 18 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** సినీ నటి నిధి అగర్వాల్ ఆల్వాల్‌లో అభిమానులను అలరించారు.ఓల్డ్ ఆల్వాల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటైన అనుటెక్స్ షాపింగ్ మాల్ ను ఆమె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావుతో కలిసి శుభారంభం చేశారు.ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి, షాపింగ్ మాల్‌లో ఏర్పాటు చేసిన పట్టు చీరలు, ట్రెండీ వస్త్రాలను పరిశీలించారు. వివిధ రంగుల,డిజైన్‌లలో అందుబాటులో ఉన్న నాణ్యమైన వస్త్రాలను సమర్థవంతమైన ధరలకు ప్రజలకు అందించడమే తమ ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు.ప్రముఖ నటి నిధి అగర్వాల్ మాట్లాడుతూ "ఈనెల 24న విడుదల కానున్న హరిహర వీరమల్లు చిత్రంలో నేను పంచమి పాత్రలో కనిపించబోతున్నాను. ప్రతి ఒక్కరూ థియేటర్లలో సినిమా వీక్షించి ఆశీర్వదించాలని కోరుతున్నాను" అన్నారు.మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ. "అనుటెక్స్ మాల్ యజమానులకు నా శుభాకాంక్షలు. ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు అందించే దిశగా ఈ మాల్ ఉపయోగపడుతుంది. ఇది నగరంలో 7వ అనుటెక్స్ మాల్ కావడం గర్వకారణం. భవిష్యత్తులో మరిన్ని మాల్స్ నెలకొల్పాలని ఆశిస్తున్నాను" అన్నారు.

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్రావు కు ఘన స్వాగతం

## పలికిన చేగుంట మండల బిజెపి నాయకులు



**చేగుంట ,జూలై 18 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి విజయ కేతనం ఎగరవేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు పేర్కొన్నారు. మెదక్ లో కార్యకర్తల సమావేశాన్ని ముగించుకొని చేగుంట మీదుగా వెళుతున్న రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును చేగుంట మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, మహిళా అధ్యక్షురాలు, లావణ్య పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై ప్రజలు విసుగు చెందారని ఆయన పేర్కొన్నారు. చేగుంట గాంధీ చౌరస్తా వద్ద వర్షంలో సైతం రాష్ట్ర అధ్యక్షునికి మండలంలోని బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మండల బిజెపి అధ్యక్షులు ఎల్లారెడ్డి, మహిళా అధ్యక్షురాలు లావణ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుజాత, నాయకులు గోవింద్, గణేష్, బాలచందర్, రఘువీర్,శేఖర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు సాయి ప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు భూపాల్, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు సాయిరాజు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా బోనాల పండుగ సంబరాలు



**నిజాంపేట్ జూలై 18(మన వార్తా ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలంగాణ బోనాల పండుగ సంబరాలు నిర్వహించామని ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు మహేందర్ అన్నారు. ఈ సంబరాలలో విద్యార్థులు పోతరాజుల వేషధారణ విన్యాసాలు నృత్య ప్రదర్శనలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాసంలో తెలంగాణ ప్రజలు గ్రామ దేవతలకు బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ బోనాల పండుగ ప్రాముఖ్యతను కనులకు కనిపించేటట్టుగా విద్యార్థినీ విద్యార్థులు వారి ప్రతిభను కనబరిచారన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఆ అమ్మవారి కృపతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, దేవయ్య,వెంకటస్వామి,రోజా, శిరీష,శ్రీనివాస్ చారి,తదితరులు పాల్గొన్నారు.


## సార్ స్పందనకు వందనం,మా ఊరికి బస్సు వచ్చింది




**-మాజీ ఎంపీటీసీ కథ సుమలత-మల్లేశం...**

**ఇల్లంతకుంట జులై 18 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామం నుండి మండల కేంద్రానికి గాని బెజ్జంకి,వేములవాడ తదితర మండలం ప్రాంతాలకు గాను బస్సు సేవలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గ్రామ మాజీ ఎంపీటీసీ కథ సుమలత మల్లేశం,మాజీ ఎంపీపీ ఉట్కూరి వెంకటరమణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వారు చొరవ తీసుకుని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో మాట్లాడగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయడంతోనే వెంటనే స్పందించి ఆర్టీసీ అధికారులతో సంప్రదించి శుక్రవారం నుంచి హుస్నాబాద్,బెజ్జంకి,రేపాక,ఇల్లంతకుంట,వేములవాడ మార్గంలో బస్సు సేవలు ప్రారంభించాల్సిందిగా చర్యలు చేపట్టారు.రేపాక గ్రామంలో బస్సు సేవలు ప్రారంభమైన సందర్భంగా మాజీ ఎంపీటీసీ కథ సుమలత-మల్లేశం,గ్రామస్తులు బస్సుకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,మాజీ ఎంపీపీ ఉట్కూరి వెంకటరమణ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కమిటీ భాస్కర్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆనంద్ రెడ్డి,రామలింగారెడ్డి,సీత మల్లయ్య, కరోబారి బాబు,లింగంపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ట్రైనింగ్ డీఎస్పీ మృతి..పోలీస్ శాఖలో విషాదం



**జమ్మికుంట,జూలై 19( మన వార్త ప్రతినిధి):**
కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో విషాదం అలుముకుంది. సీనియర్ పోలీస్ అధికారి గుండెపోటుతో దుర్మరణం చెందారు. పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో పనిచేస్తున్న డిఎస్పీ మహేష్ శుక్రవారం గుండెపోటుకు గురి కావడంతో మృత్యువాత పడ్డారు .ఆయన సతీమణి మాధవి హుజురాబాద్ ఏసిపి గా పనిచేస్తున్నారు. హుజూరాబాద్ నుండి కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో విధులు నిర్వర్తించేందుకు వెళుతుంటారు. శుక్రవారం ఉదయం ఒక్కసారిగా అపస్మారక స్థితికి చేరుకున్న డిఎస్పి మహేష్ ను వెంటనే హుజురాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు .అప్పటికే పరిస్థితి చేయి దాటిపోయిందని గమనించిన హుజూరాబాద్ ఆసుపత్రి డాక్టర్లు గంటకు పైగా సిపిఆర్ చేసిన ఫలితం లేకుండా పోయింది.మహేష్ మరణించినట్టుగా డాక్టర్లు ధ్రువీకరించడంతో మృతదేహాన్ని కరీంనగర్ కు తరలించారు . 1995 బ్యాచ్ కు చెందిన మహేష్ వార్త విన్న పోలీసులను ద్విగ్భ్రాంతికి గురి చేసింది.

## తారక్ నంద పేరుకు బుడతడు..రికార్డులు కొడతాడు



**-5 ఏళ్ల చావా తారక్ నంద ప్రపంచ రికార్డ్ సృష్టించాడు....**
**-2024 లో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ తారక్ ఖాతాలో...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఐదు సంవత్సరాల వయసు పిల్లలు అంటే సామాన్యంగా ఆట పాటలు , అల్లరి చేస్తూ ముద్దు ముద్దుగా మాటలు చెప్పడం మనకు తెలుసు కానీ. 5 సంవత్సరాల వయసులో ప్రపంచ రికార్డు సాధించడం అంటే మామూలు విషయం కాదు. వివరాలు ఇలా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ ప్రముఖ వైద్యులు ఆర్ కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ డాక్టర్ చావా ఆశ్లేష ల కుమారుడు మాస్టర్ చావా తారక్ నంద అతి తక్కువ సమయంలో మొత్తం దేశాలు వాటి రాజధాని నగరాల పేర్లు అనర్గళంగా చెప్పటంతో వరల్డ్ రికార్డు సృష్టించాడు. గత ఏడాది 100 దేశాల పేర్లు మరియు వాటి రాజధాని నగరాల పేర్లు చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ను తారక్ తన ఖాతాలో వేసుకోగా ఇప్పుడు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ నుండి మరొక అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు , భువనగిరి జోన్ డీసీపీ ఆంక్షాష్ యాదవ్ చిన్నారికి అభినందనలు తెలియజేశారు. ఇంత చిన్న వయసులో ఈ అవార్డు సాధించడం చాలా గొప్ప విషయమని ఎంతో కృషి మరియు పట్టుదల వలనే ఇది సాధ్యం అవుతుందని ప్రశంసించారు. దీని కొరకు బాబును ట్రైన్ చేసిన తల్లిదండ్రులను కలెక్టర్ డిసిపి లు అభినందించారు. ముందు ముందు ఇంకా మంచి విజయాలు సాధించాలని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆ దిశగా అడుగులు వేసేందుకు ప్రయత్నించాలని తారక్ నందను తల్లిదండ్రులను కోరారు.

## మల్కాజ్గిరి జిల్లాలో దిశా కమిటీ సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహణ




**-జిల్లా అభివృద్ధిపై సమగ్ర చర్చ ఎ కేంద్ర పథకాల అమలుపై అవగాహన..**

**మల్కాజిగిరి జిల్లా జూలై 18 మన వార్త జిల్లా ప్రతినిధి** అంతోని:మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం, అంతాయిపల్లిలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశానికి దిశా కమిటీ చైర్పర్సన్, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మాను చౌదరి, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా,(డిఆర్ డి ఓ) సీఈఓ జి. కాంతమ్మ, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.(ఎంజిఎన్ఆర్ఈజిఏ)ఆరోగ్య, విద్య రంగాల్లో కీలక సూచనలు ఈ సమావేశంలో మాట్లాడిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, జిల్లాలో(ఎంజి ఎన్ఆర్ఈజిఏ ) వేతనదారులకు తక్కువ జాబ్ కార్డులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్కు ప్రత్యేక విద్యుత్ సరఫరా, అనస్థీషియా పరికరాలు, డయాలసిస్ కేంద్రం, బ్లడ్ బ్యాంక్ వంటి సౌకర్యాల ఏర్పాటు అవసరమని సూచించారు.యూపీహెచ్ ల స్థలాల కేటాయింపు వేగవంతం చేయాలని కోరుతూ, మౌలాలి ఆర్టీసీ కాలనీలో 700 గజాల ప్రభుత్వ భూమిలో యూపీహెచ్ ఏర్పాటు చేయవచ్చని వివరించారు. నేరేడ్మెట్లో స్థలం కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. భూముల ఆక్రమణలపై గట్టి చర్యలు అవసరం అల్వాల్ జొన్నబండ పరిధిలో సర్వే నంబర్లు 22, 23, మల్కాజిగిరిలో 582, 583, మరియు 844 లో భూముల ఆక్రమణలు పెరిగిపోతుండటంతో పూర్తి సర్వే చేసి, జిల్లా-నియోజకవర్గాల హద్దులు స్పష్టంగా నిర్ణయించాలని సూచించారు.వలస కార్మికులు, ఆయుష్మాన్ కార్డులపై అవగాహన పట్టణ ప్రాంతాల్లో వలస కార్మికులకు జాబ్ కార్డుల జారీ, ఆయుష్మాన్ కార్డుల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను కోరారు. విద్యా రంగ అభివృద్ధిపై దృష్టి అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి, మన ఊరు %-% మన బడి పథకం కింద మంజూరైన నిధుల సమర్థ వినియోగం, డిగ్రీ కళాశాల స్థల కేటాయింపుకు రూ.3 కోట్ల నిధుల మంజూరుపై ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కౌకూరు జడ్పీ హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణాన్ని ఆర్మీ అధికారుల సహకారంతో పూర్తిచేయాలని సూచించారు.నవోదయ విద్యాలయం మంజూరుకు తనంతట తానే కృషి చేస్తానని చెప్పారు.పథకాల పురోగతిపై సమీక్ష పి ఎం.విశ్వకర్మ పథకం కింద మల్కాజ్గిరిలో లబ్దిదారుల వివరాలు తెలపాలని అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే, ఎం ఎస్ ఎం ఈ - సి డి పి.నిధుల ద్వారా మౌలిక వసతుల అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు.

## ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం



**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..**

**కొడిమ్యాల:జులై 18 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని కొడిమ్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు తెలిపారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పదహారు నెలల కాలంలో రెండు లక్షల లోపు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 9 రోజుల్లో 9000 కోట్ల రైతులకు పెట్టుబడి సహాయం క్రింద రైతు భరోసా నిధులు అందించమని, గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ తెలంగాణ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు నిరంతర ప్రక్రియలో అందిస్తున్నాం అని ,ఇళ్ళు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్ళు కట్టిస్తున్నామని నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు చేశామని తెలిపారు రాబోవు స్థానిక ఎన్నికలలో కొడిమ్యాల మండలంలో అన్ని ప్రదేశికాలలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం అని తెలిపారు, గత సర్కార్ పాలనలో ప్రజలు త్రివ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇప్పుడిప్పుడే రాష్ట్రం ఆర్థిక పురోగతి సాధిస్తుందని రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తాం అని ప్రజలలో వస్తున్నా ఆదరణ ఓర్వలేక ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని రాబోవు రోజుల్లో ప్రజలే ప్రతిపక్షాలకు బుద్ధి చెపుతారని అయన తెలిపారు ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, మాజీ కే, డి, సి, సి ఎల్, బి డైరెక్టర్ గుడిమాల్లిఖార్జున్ రెడ్డి,కొండగట్టు ఆలయ డైరెక్టర్ కొండూరి రాజేష్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కైసర్ నగర్ లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జులై 18,(మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్,కైసర్ నగర్ వాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి కైసర్ నగర్ అభివృద్ధిలో భాగంగా మజీద్-ఇ-రెహ్మానియా నుండి గణేష్ కట్ట రోడ్డు చివరి వరకు 54 లక్షలతో సిసి రోడ్డు మంజూరు చేపించారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సిసి రోడ్లు మంజూరైన బస్తిలో బస్తివాస లతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో,ప్రజా సంక్షేమామే ముఖ్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముందుకెళున్నారని అన్నారు. కైసర్ నగర్ అభివృద్ధికి ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే స్పందిచారు. కాబట్టి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కైసర్ నగర్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ తౌసిఫ్ అహ్మద్,మహమ్మద్ దావూద్, అబ్దుల్ జమీల్, మహమ్మద్ జబ్బార్, మహమ్మద్ సలీం, మహమ్మద్ మహమూద్, మహమ్మద్ ఖుద్దుస్, రాములు, నర్సాగౌడ్, భవాని అక్క, మహమ్మద్ అలీమ్, మహబూబ్, హబీబ్ గార్లతో పాటు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పలకలు అందజేత



**దేవరకద్ర,జులై 18(మన వార్త ప్రతినిధి)**
వనపర్తి జిల్లా కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో తెలంగాణ ఉద్యమకారులు టీజీ మహేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నటు 90 మంది విద్యార్థులకి హ్యాండ్ రైటింగ్ నోట్ బుక్స్ మరియు పలకలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మూలమల్ల యుగంధర్ రెడ్డి,మాజీ ఉప్ప సర్పంచి జగదీష్,బీఎస్పీ నాయకులు మాసన్న,గ్రామ పంచాయతీ మాజీ సభ్యులు భరత్ యాదవ్,వహీద్,ఆంజనేయులు,మోహన్ బాబు మరియు ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాలు భీం రావు మరియు ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు గ్రామ నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు అక్రమించుకున్నారని తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత



**శంకరపట్నం:జూలై18(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కన్నాపూర్ లోని కిష్కింద పల్లె రోడ్డును మాజీ సర్పంచ్ కాటం శివారెడ్డి,ఆయన ఇద్దరు కుమారులు జేసీబీ,ట్రాక్టర్లతో ఆక్రమించుకున్నారని తహసిల్దార్ సురేఖ,మండల పరిషత్ అధికారులకు శుక్రవారం కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు.కన్నాపూర్ బీసీ కాలనీ కోసం 1985లో అప్పటి కమలాపూర్ ఎమ్మెల్యే ముద్దసాని దామోదర్ రెడ్డి 24 ఫీట్లలో రోడ్డు వేశారన్నారు,ఈ రోడ్డుపై ఎడ్లబండ్లు,ట్రాక్టర్లు,మోటార్ సైకిళ్ళు,ఆటోలు,పాఠశాల వ్యాన్లు నడక దారిలో వెళ్తున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ప్రాంతంలో ప్రభుత్వానికి 18 గుంటల భూమి ఉండగా శివారెడ్డికి 18 గుంటల భూమిని కలిపి 24 ఫీట్ల రోడ్డును అప్పటి కమలాపూర్ ఎమ్మెల్యే దామోదర్ రెడ్డి నిర్మించారని పేర్కొన్నారు.కాగా 2012లో సింగిల్ విండో మాజీ చైర్మన్ కాల్వ పాపిరెడ్డి రూ.20వేల రూపాయలతో గుంతలను టాక్టర్ ద్వారా మొరం పోయించారని తెలిపారు.తాజా మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి సైతం గుంతల రోడ్డును పరమత్తు చేశారని తెలిపారు.ఈనెల 13న జేసీబీ, ట్రాక్టర్లతో మాజీ సర్పంచ్ కాటం శివారెడ్డి,ఆయన ఇద్దరు కుమారులు రాజేందర్ రెడ్డి,దేవేందర్ రెడ్డిలు జేసీబీ ట్రాక్టర్లతో 24 ఫీట్ల రోడ్డును 10 ఫీట్ల వరకు తొలగించి రహదారి ఆక్రమించుకున్నారని తహసిల్దార్ కి ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు. వెంటనే స్పందించిన తహసిల్దార్ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి ఆక్రమించుకున్న శివారెడ్డి పై చర్య తీసుకోవాలని ఆదేశించారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తగా ఉండాలి



**-మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య...**

**చిన్నశంకరంపేట, జూలై 18(మన వార్తా ప్రతినిధి నరేందర్)** స్వచ్ఛత అందరి బాధ్యత అని, వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య అన్నారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని అంబాజీపేట గ్రామంలో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పలు ఇళ్ల వద్ద పాత కుండీలు, తొట్టీలు, పాత టైర్లను తొలగించి, నిల్వ ఉన్న నీటిని పారపోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. వర్షాకాలం దృష్ట్యా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉన్నట్లయితే దెంగ్యూ దోమలు పెరిగే అవకాశం ఉంటుందని దీంతో డెంగ్యూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు, అపరిశుభ్రత వల్ల రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు అప్రమత్తతతో ఉంటూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్ ఏఎన్ఎం యాదమ్మ, పంచాయతీ కార్యదర్శి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ ను కలిసిన మర్కంటి కనకయ్య



**గజ్వేల్ జూలై 18 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ మర్కంటి కనకయ్య ముదిరాజ్ అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ గా బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై తక్షణమే చర్య తీసుకుని మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

## పీఆర్ టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



**శంకరపట్నం:జూలై18(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కొత్తగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో పీఆర్ టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ముస్కు తిరుపతిరెడ్డి ప్రారంభించారు.ఉపాధ్యాయులకు పదోన్నతులు,పెండింగ్ బిల్లులు ఇప్పించేందుకు పీఆర్ టీయు కృషి చేస్తుందని పేర్కొన్నారు.విద్యారంగం అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వేముల లక్ష్మీనారాయణ,మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు,రాష్ట్ర బాధ్యులు వెంకటరామ్ రెడ్డి,లింగారెడ్డిలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం...

**మల్కాజ్గిరి జిల్లా జూలై 18 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం సాయినగర్ కాలనీలోని నల్ల పోచమ్మ ఆలయం సమీపంలో,సెలెక్ట్ థియేటర్ దగ్గర, ఆసుపత్రి పక్కన చెట్టు కింద గుర్తుతెలియని పురుష మృతదేహం కనుగొనబడింది.ఈ ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది.మృతుడు వయసు సుమారు 40-45 సంవత్సరాలు ఉండవచ్చని అంచనా. ఇతడు మెడలో క్రైస్తవ సిలువ ధరించి ఉన్నాడు. ధరిస్తున్న దుస్తులు గ్రే అండ్ బ్లాక్ కలర్ ఫుల్ స్లీవ్ టీషర్ట్, దాని కింద ఎరుపు-నలుపు చెక్స్ షర్ట్, బ్లూ జీన్స్ ప్యాంట్. మృతుని ఎత్తు సుమారు 5 అడుగులు 8 అంగుళాలు.గుర్తింపు గుర్తులు:కుడి చేయిపై అనే పేరు మరియు త్రిశూల్ ఆకారంలో గుర్తు టాటూ ఉంది.ఎడమ వైపు ఛాతీపై అనే పేర్లతో టాటూ ఉంది.ఈ మృతదేహం ఎవరిదో గుర్తించగలిగే సమాచారం మీ వద్ద ఉంటే, వెంటనే అల్వాల్ పోలీసులకు సమాచారం ఇవ్వగలరు.సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 8712663259:9490617215:8712554138 : అల్వాల్ పోలీస్ స్టేషన్.

## అర్హులైనోలందరికి రేషన్ కార్డులు వస్తాయి...



**-రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ...**

**-ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**


అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని , ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగు తుందని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. శుక్రవారం రోజు ఆలేరు నియోజకవర్గ స్థాయిలో యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ నందు అహార భద్రత కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఆలేరు నియోజకవర్గంలో కొత్తగా 5,600 రేషన్ కార్డులు మంజూరీ చేయడం జరిగిందని , 15,632 యూనిట్లు మొత్తం 18,640 మంది సుమారు ఆలేరు నియోజకవర్గంలోనే 36 వేల మందికి 6 కిలోల చొప్పున తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యంతో పేద వాళ్లు అన్నం తినకుండా బియ్యం దళారులకు అమ్ముకునేవారు , ఈ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన మేరకు పేదవారు కడుపునిండా అన్నం తినాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఏ బియ్యం తింటున్నారో అదే బియ్యం ప్రతి పేదవారు సన్న బియ్యంతో కడుపునిండా తినాలని గొప్ప కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. పేదవారి సొంతింటి కల నెర వేర్చేందుకు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు , మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి సంక్షేమ పథకంలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మహిళలు కాంట్రాక్టర్ గా మారి నిర్మాణాలు చేపట్టారన్నారు. పలు అభివృద్ధికి , సంక్షేమ కార్యక్రమాలకు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్ , పెట్రోల్ బంకులు , అద్దె బస్సులు , స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ , ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి సంక్షేమ పథకాలు మహిళలకు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం అవడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మహిళ సంఘాలకి లోన్ భీమా , ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెల లోనే రైతులకు రైతు భరోసా ఇచ్చామన్నారు. భారతదేశంలోనే ఎక్కడలేని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. రైతులు సన్న రకం వడ్లు పండించిన వారికి 500 రూపాయలు బోనస్ ఇచ్చామన్నారు. అవే సన్న బియ్యం రైస్ మిల్లులకు తరలించి అర్హులైన ప్రతి లబ్ధిదారులకు 6 కిలోల చొప్పున పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి దారులకు రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఉద్దేశం అన్నారు. జిల్లాలో 1/4 శాతం ఆలేరు నియోజకవర్గ లబ్ధిదారులకే కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎవరైతే తొందరగా పూర్తి చేసి గృహప్రవేశాలు చేపడుతారో వారికి ఆలేరు శాసనసభ్యులు నూతన వస్త్రాలు గొర్రె పొట్టేలు అందించడం ఎంతో అభినందనీయమని అందుకు ప్రతి ఒక్కరు వారికి కృతజ్ఞతలు తెలుపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి , ఆలేరు , మోత్కూరు మార్కెట్ కమిటీల చైర్మన్ లు ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి , విమల వెంకటేష్ , ఆర్డీఓ కృష్ణారెడ్డి , ఆలేరు నియోజక వర్గం తహసీల్దార్ లు , ప్రజా ప్రతినిధులు , లబ్ధిదారులు , జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ వి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్ర శేఖర్ కు ఆహ్వాన పత్రిక అందజేత



**గజ్వేల్ జూలై 18( మన వార్త ప్రతినిధి జీ మురళి)** యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ఆశ్రమ నిర్వాహకులు వాసవి మాత ఉపాసకులు, ఐ వి ఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, శుక్రవారం హైదరాబాద్ లో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్ర శేఖర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఈ నెల 29 న నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు,ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొన వలసిందిగా ఐ వి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్ర శేఖర్ కు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు.

## ఘనంగా మహిషాసుర మర్ధిని అమ్మవారి మహోత్సవాలు



**గజ్వేల్ జూలై 18 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజగామా గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మహిషాసుర మర్ధిని అమ్మవారి జాతర వేడుకలను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు.దేశంలోనే రెండవ దేవాలయంగా ప్రసిద్ధి చెందిన అత్యంత మహిమగల శ్రీశ్రీశ్రీ మహిసాసుర మర్ధిని అమ్మవారి జాతర మహోత్సవాలను అమ్మవారి జాతరను వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలివంచారు.అమ్మవారి ఆలయంలో జంగం రాజ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాజ్ కుమార్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ మహిషాసుర మర్ధిని అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలని అమ్మదయతో అందరూ బాగుండాలని అన్నారు. సకాలంలో వర్షాలు పడి పాడి పంటలు పడి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. శ్రీశ్రీశ్రీ మహిషాసుర మర్ధిని అమ్మవారి దేవాలయం పునర్నిర్మానంలో భాగంగా తన వంతు సహాయంగా లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ పంతులు,సంతోష్ కుమార్, సోమేశ్వర్ పంతులు, ఎస్ఆర్ సుదర్శన్, సిహెచ్ మధుసూదన్ రెడ్డి, శివ, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తెరచివున్న వాటర్ వాల్స్ పై కప్పులు..



**- వాహనదారులకు, పాదచారులకు పొంచి ఉన్న ప్రమాదం..**

**- ప్రమాదం జరిగితే కాని పట్టించుకోరా..**

**జమ్మికుంట, జులై 18 ( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని ముఖ్య కూడలిలోని రోడ్డుకు ఇరువైపులా వాటర్ వాల్స్ పై కప్పులు పెట్టక పోవడంతో ప్రమాదం పొంచి ఉంది.పట్టణంలోని కేవికే కృషి విజ్ఞాన కేంద్రం ముఖ ద్వారం ప్రక్కన ప్రధాన రహదారికి ఇరువైపులా మిషన్ భగీరథ నీటి వాల్స్ పై చాలా రోజుల నుండి పైకప్పులు పెట్టడం మరచిపోయారు. నిత్యం రవాణా జరిగే ప్రాంతం కావడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తహసిల్దార్ ,ఎంపీడీఓ ,కార్యాలయాలకు, కృషి విజ్ఞాన కేంద్రానికి వివిధ వనుల కోనం వచ్చే రైతులు,ప్రజలు,వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రమాదం అంచునుండి ప్రయాణం చేస్తున్నారు.అధికారులు స్పందించి వాటిపై తెరచి వున్న పై కప్పులు మూసి వేయాలని కోరుతున్నారు.



## నాచారం దేవస్థానం పాలక మండలి సమావేశం



**గజ్వేల్ జూలై 18 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్ధిపేట జిల్లా వర్గల్ మండలం లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం, నాచారం గుట్ట లో శుక్రవారం నాచారం దేవస్థానం చైర్మన్ పల్లెర్ల రవీందర్ అధ్యక్షతన పాలకవర్గం మొదటి సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో అర్చకులు, సిబ్బందితో పరస్పర పరిచయ కార్యక్రమం నిర్వహించారు చైర్మన్ రవీందర్ అధ్యక్షతన పాలకమండలి సభ్యులు పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించి విజయరామారావు, కార్యనిర్వాణాధికారికి సూచించడం సూచించారు. 1. సిబ్బంది సమయపాలన పాటించుటకు బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రారంభించడం జరిగింది మరియు విధులలో నిర్లక్ష్యం వహించినను శాఖపరమైన చర్యలను తీసుకొనుటకు ఈవోకు ఏకగ్రీవంగా తీర్మానించి కోరనైనది, 2. మాస్టర్ ప్లాన్ పునరుద్ధరణ నిమిత్తం ప్రభుత్వానికి తగు నివేదికలు పంపించి ఆమోదింప చేయవలసిందిగా ఈవోను కోరనైనది. 3. ప్రస్తుతం పనిచేయుచున్న సీసీ కెమెరాలకు అదనంగా మరికొన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసినదిగా ఈవో ను కోరనైనది. ఈ సమావేశంలో వి. విజయ రామారావు, కార్యనిర్వాహణాధికారి, ధర్మకర్తలు- జగ్గయ్యగారి శేఖర్ గుప్తా, దేశపతి ఉ షశ్రీ ,గాలి కిష్టయ్య, కొత్తపల్లి శ్రీనివాస్, జగ్గన్నగారి సురేందర్ రెడ్డి, తిరుమలరావు, రుద్ర శ్రీహరి, చందా నాగరాజు, జగన్నాథచార్యులు ఎక్స్ అఫీషియో మెంబర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూలై 22న ఛలో గన్ పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం యెల్ల పోశెట్టి



**వేములవాడ జూలై 18 ( మన వార్త ప్రతినిధి కట్కూరి ప్రశాంత్ కుమార్ )**
తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ఆధ్వర్యంలో జూలై 22న (మంగళవారం) మధ్యాహ్నం హైదరాబాద్ గన్ పార్క్ వద్ద నిర్వహించనున్న ఛలో గన్ పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి పిలుపునిచ్చారు. ఈ మేరకు అయన వేములవాడలోని కళ విభాగ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని 33 జిల్లాల ఉద్యమకారులు, కళాకారులు, కళాకారిణులు, కవులు, రచయితలు, సాహితీవేత్తలు, జిల్లా మరియు మండల కన్వీనర్లు, మహిళా కళాబృందాల నాయకురాళ్లు, గాయకులు, గాయకురాళు భారీ సంఖ్యలో హాజరుకావాలన్నారు. కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా ఉండనున్న ఈ సమావేశానికి పాల్గొనదలచిన కళాకారులు తమ కళా బృందాల వివరాలను జూలై 21 సాయంత్రం లోపు వాట్సాప్ ద్వారా 9290093676 నంబరుకు పంపి పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం జిల్లా, మండల స్థాయి నాయకులు పూర్తి బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి



**దేవరకద్ర,జులై18(మన వార్త ప్రతినిధి)**
సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతురాజు రాములు అన్నారు. ఈ మేరకు వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మాలయపల్లి గ్రామానికి చెందిన సందు మన్నెమ్మ,రవి సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేషన్న,పుల్లన్న, కొండన్న, మదనపురం మాజీ సర్పంచ్ వేమన్న, కొత్తపల్లి గట్టన్న,కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు షాపురం శాంతన్న,మహిళా నాయకురాలు రాధమ్మ, శీను, నాగన్న, తిమ్మలు, రాఘవేంద్ర, మాసన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీలో చేరిన దాచారం గ్రామస్తులు



**ఇల్లంతకుంట జూలై 18 (మన వార్త ప్రతినిధి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని దాచారం గ్రామానికి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున శుక్రవారం కరీంనగర్ లో బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మార్గదర్శనంలో,బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వారి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నూతన సభ్యులకు పార్టీలో చేరిన వారికి కండువలు కప్పి మనస్పూర్తిగా బీజేపీ పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ పార్టీలో చేరిన వారు పొన్నం రమేష్,మారవేణి చంద్రశేఖర్,గజేల రాజమల్లు,నరిగె మల్లేశం,కట్కూరి అరుణ్,మారలేని రాజు,కావటి దయాకర్,మ్యాకల మల్లేశం,బర్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధికి బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని బిజెపి పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడాలని ఆయన సూచించారు,పార్టీ బలోపేతానికి ఎవరు కష్టపడి పని చేస్తారో వారికి తగిన గౌరవం లభిస్తుందన్నారు. పార్టీలో నూతన సభ్యులు మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ దేశ ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలు,బడుగు,బలహీనవర్గాల అభివృద్ధికి గడుతున్న కృషి దేశవ్యాప్తంగా ప్రజల మనసులను గెలుచుకుంటుంది అదే స్ఫూర్తితో, మోడీ వారి నాయకత్వానికి ఆకర్షితులై పార్టీలో మనస్ఫూర్తిగా చేరుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బూమల్ల అనిల్ కుమార్, 11 సంవత్సరాల అభివృద్ధి పాలన మండల ఇన్చార్జ్ ఆడిచెర్ల రాజు,దాచారం గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు మారవేణి రాజు (శ్రీశైలం),మాజీ సర్పంచ్ చెప్పాల గంగాధర్, జాప శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గండ్రపల్లి పాక్స్ ఛైర్మెన్ ను పరామర్శించిన ప్రణవ్..



**జమ్మికుంట, జులై 18( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండల పరిధిలోని గండ్రపల్లి పాక్స్ ఛైర్మెన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు ప్రమాదవశాత్తూ గాయపడగా చికిత్స పొందుతున్న ఆయన్ను శుక్రవారం హన్మకొండలోని రోహిణి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. అనంతరం ఆయనకు అందుతున్న చికిత్స గురించి డాక్టర్లను అడిగి తెలుసుకొని,మెరుగైన చికిత్స అందించాలని కోరారు. అయన వెంట జమ్మికుంట మండల అధ్యక్షుడు పరుశురాం రావు,హుజూరాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్,పాక్స్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘట్కేసర్ మున్సిపాలిటీలో అవినీతి రాజ్యం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై 18 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మాజీ కౌన్సిలర్లు బ్రోకర్లుగా మారారుఅవినీతిపై ప్రభుత్వ తక్షణ చర్యకు బీజేపీ నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి డిమాండ్ ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఇంటి నిర్మాణాలకు అనుమతుల పేరుతో అధికారులు, సిబ్బంది భారీగా లంచాలు తీసుకుంటున్నారని బీజేపీ ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆరోపించారు. ఇటీవల ఇంటి నిర్మాణాలకు అనుమతులు పొందే విషయాల్లో ప్రజలు తీవ్ర అవినీతి, దౌర్జన్యానికి లోనవుతున్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో పనులు నేరుగా జరిగే పరిస్థితి లేకుండా, మాజీ కౌన్సిలర్లు స్వయంగా బ్రోకర్లుగా మారి, పట్టణ ప్రణాళికాధికారి(టీపీఓ), కమిషనర్లు, సిబ్బందికి ముట్టజెప్పుతూ పర్మిషన్లను ఇస్తున్నారు. అవినీతి విధానాలు ఇలా ఉన్నాయి ఆన్‌లైన్ ద్వారా చెల్లించాల్సిన ఫీజు కంటే రెట్టింపు డబ్బు లంచంగా డిమాండ్ చేస్తూ, టీపీఓ అక్రమంగావ్యవహరిస్తున్నాడు. మాస్టర్ ప్లాన్ రోడ్లలో, సెట్బ్యాక్, ఎన్.ఓ.సీ (ఎన్ఓసి) అనుమతుల పేరుతో లౌకట్లలో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. సాదా ప్రజలు నేరుగా వెళ్లితే అనుమతి ఇవ్వరు, కానీ ప్లానర్ బ్రోకర్ల ద్వారా వెళ్లినపుడే లంచం తీసుకుని అనుమతులు ఇస్తున్నారు. మున్సిపాలిటీ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా,సిబ్బంది ద్వారా బయట ప్లానర్లతో పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగాకోరుతున్నాం,అవినీతిపరులపై తక్షణంగా విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజలు ఎటువంటి లంచాలు ఇవ్వకుండా వారి పనులు సులభంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి. కొమ్మిడి మహిపాల్ రెడ్డి అధ్యక్షుడు, బీజేపీ %-% ఘట్కేసర్ మున్సిపాలిటీ అన్నారు.

## గౌతమ్ మోడల్ స్కూల్ లోట్రీ ప్లాంటేషన్, మెహందీ సంబరాలు



**వేములవాడ జూలై 18 ( మన వార్త ప్రతినిధి కట్కూరి సంతోష్ కుమార్)**
వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ లో శుక్రవారం పర్యావరణ పరిరక్షణకై ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమం, ఆషాడమాసాన్ని పురస్కరించుకుని మెహందీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ప్రాంగణం మొత్తం పచ్చదనంతో కళకళలాడేలా వివిధ రకాల మొక్కలను నాటారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు పర్యావరణ రక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ మాట్లాడుతూ...మొక్కలు నాటడం మన భవిష్యత్ తరాలకు అందించే గొప్ప సంపదని,ఒక్కో విద్యార్థి ఒక మొక్క నాటితే పచ్చదనం పెరగడంతో పాటు వాతావరణం కూడా శుభ్రంగా ఉంటుందన్నారు. పర్యావరణాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని సూచించారు. ప్రిన్సిపల్ హరి కిషన్ మాట్లాడుతూ..పర్యావరణం కాపాడటం ఒక సామాజిక బాధ్యతని ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యాన్ని పెంచుతాయన్నారు. పాఠశాలలు పిల్లల్లో సామాజిక బాధ్యత, సంప్రదాయాల పట్ల గౌరవం పెంచే వేదిక కావాలని తెలిపారు. అనంతరం ఆషాడమాసాన్ని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా మెహందీ వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు చేతులకు అలంకరించిన మెహందీ డిజైన్లతో ఉత్సవ వాతావరణం నెలకొంది. ఆషాడమాస ప్రత్యేకతలు, సంప్రదాయాల ప్రాధాన్యం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొని, మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.

## వర్షంలో సైతం శంకుస్థాపనలు చేసిన భువనగిరి ఎమ్మెల్యే



**-జోరు వానలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటన...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా బీబినగర్ మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం రోజు పడమటిసోమారం గ్రామంలో లింగబసవేశ్వర స్వామి వారిని దర్శించుకొని సిజిఫ్ గ్రాంట్ ధ్వారా మంజూరైన 50 లక్షల రూపాయలతో , హెచ్ఎండీఏ నిధులు 50 లక్షలు , ఎస్సి సి.ఆర్.ఆర్ 8 లక్షలు , డిఎంయఫ్ 10 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వెంకిర్యాల గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 72 లక్షల రుపాయలతో , ఎస్సి సి.ఆర్.ఆర్ 9 లక్షలతో , పల్లెగూడెం గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 26 లక్షలతో , రుద్రవెల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 26 లక్షల రుపాయలతో ఎస్సి సి.ఆర్.ఆర్ 5 లక్షలతో , రఘువాపురం గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 50 లక్షల రుపాయలతో , ఎస్సి సి.ఆర్.ఆర్ 3 లక్షలతో , చిన్నరావులపల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 50 లక్షల రుపాయలతో , ఎస్సి సి.ఆర్.ఆర్ 13 లక్షల రుపాయలతో , బ్రాహ్మణపల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 62 లక్షల రుపాయలతో , ఎస్సి సి.ఆర్.ఆర్ 15 లక్షలతో , బట్టు గూడెం గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 45 లక్షల రుపాయలు ఎస్సి సి.ఆర్.ఆర్ 15లక్షల రూపాయలతో , గుర్రాలదండి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 30 లక్షల రుపాయలతో , ఎస్సి సి.ఆర్.ఆర్ 8 లక్షలతో , జంపల్లి గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 40 లక్షలతో , ఎస్సి సి.ఆర్.ఆర్ 5 లక్షల రుపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ సెల్ పాయింట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆషాఢ మాస వనభోజనాలు ఘనంగా నిర్వహణ




**-కొబ్బరికాయ కొట్టి బస్సు ప్రారంభించిన పట్టణ సెల్ పాయింట్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌటపల్లి వెంకటేష్...**
**వేములవాడ, జూలై 18 ( మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)**
వేములవాడ పట్టణ సెల్ పాయింట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని వనభోజన కార్యక్రమం వైభవంగా జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు చౌటపల్లి వెంకటేష్ నేతృత్వంలో యజమానులు నిర్మల్ జిల్లా అడెల్లి పోచమ్మ ఆలయం వద్దకు బస్సులో బయలుదేరారు. ప్రారంభానికి ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అధ్యక్షుడు కొబ్బరికాయ కొట్టి బస్సును ప్రారంభించారు. సభ్యులందరూ ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛమైన వాతావరణంలో ఆటపాటలతో ఆనందంగా వనభోజనాలు సాగించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ, “సెల్ పాయింట్ యజమానుల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తం అని, రోజు తీవ్ర ఒత్తిడితో ఉన్న మనస్సుకు మానసిక ఉల్లాసం ప్రశాంతత కోసం ప్రతియేటా నిర్వాహకుల సహకారంతో వనభోజనాలు నిర్వహిస్తాం,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెల్ పాయింట్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నం పోలీస్ స్టేషన్ సందర్శించిన అడిషనల్ డీసీపీ



**శంకరపట్నం:జూలై18(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్ ను శుక్రవారం అడిషనల్ డీసీపీ బీం రావు సందర్శించారు.కేసుల విచారణ పురోగతి ఎఫ్ఐఆర్ నమోదు తదితర విషయాలను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ సిబ్బందితో అడిగి వివరాలు తెలుసుకున్నారు.పోలీస్ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు.అడిషనల్ డీసీపీ వెంట హుజురాబాద్ సీఐ వెంకట్,ఎస్ఐ శేఖర్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

## ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు



**జహీరాబాద్, జులై 18 (మన వార్త)**: తన భార్య ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు రాగ, కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ పత్రికా ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిది పస్థాపూర్ నివాసి బల్పటి మణెమ్మ (57) ఈ నెల 15 ఉదయం 5 గంటల సమయంలో ఇంటినుండి ఎవరికీ చెప్పకుండా వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని భర్త లక్ష్మయ్య పోలీసులకు పిర్యాదు చేశాడు. మణెమ్మ ఇంటి నుండి వెళ్ళినప్పుడు నీలి రంగు చీర, ఎరుపు రంగు బ్లౌజు ధరించి ఉందని పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు సమాచారం ఇవ్వగలరని ఎస్ఐ కోరారు.

## ఈనెల 25న కురుమ సంఘం మండల కమిటీ ఎన్నికలు



**-సంఘంలోని నాయకులు, కులాభిమానులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలువు....**
**వేములవాడ జులై 18 ( మన వార్త ప్రతినిధి )**
వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో శుక్రవారం పూర్వ జిల్లా కురుమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పూర్వ జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత కురుమ సంఘం కమిటీ యొక్క కాలపరిమితి పూర్తయిన నేపథ్యంలో, కొత్త జిల్లా కార్యవర్గం మరియు మండల కమిటీలను ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా, వేములవాడ రూరల్ మండలం మరియు వేములవాడ పట్టణ సంఘాలకు చెందిన క్రియాశీల సభ్యత్వ నమోదు మరియు మండల కమిటీ ఎన్నికలు ఈనెల జూలై 25 శుక్రవారం రోజున నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల కమిటీల అభ్యున్నతికి, సంఘ పరిపాలన బలోపేతానికి ఈ ఎన్నికలు కీలకమని చెప్పారు.ఈ సమావేశంలో కురుమ సంఘానికి చెందిన ప్రముఖులు నాగం కుమార్, గుంటి శంకర్, జక్కుల తిరుపతి, ఏనుగుల శ్రీనివాస్, మ్యకల గణేష్, చిమ్మల్ల మల్లేశం, ఓల్లెం నాగరాజు, కిషన్, ముత్త మహేష్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు. వారు ఎన్నికల ప్రక్రియపై తమ సంపూర్ణ మద్దతు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏనుగుల కనకయ్య, రెండు మండలాలకు చెందిన కురుమ సంఘ నాయకులు, సభ్యులు మరియు కులాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇల్లు రాలేదు.ఇండ్లలో పని చేసుకుంటూ ఇల్లు కట్టుకుంటున్న



**జూలై.18. మన వార్త ప్రతినిధి**
**-**
**భర్తలేదుఆత్మహత్యచేసుకోవాలనుకున్నప్రభుత్వపరమైనఇందిరమ్మ ఇల్లు కేటాయించండి.**
కల్వకుర్తి నియోజకవర్గం లోని ఎల్లికల్ తండకు చెందిన సిరి వైఫ్ ఆఫ్ గుండియా నాయక్. వయసు 45 సంవత్సరాలు భర్త గుండియా నాయక్ చనిపోవడం జరిగింది.ఇద్దరు పిల్లలు కూతురు పెళ్లి చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుంది కానీ నిరుపేదరాలు అయినా తనకు మాత్రం ఇంద్రమ్మ ఇల్లు రాలేదని తన భర్త చనిపోయి చాలా సంవత్సరాలు అవుతున్న ఇండ్లలో పని చేసుకుంటూ ఇంటిని పోషించుకుంటున్నానని ఇందిరమ్మఇండ్లుకట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇస్తుంది కానీ తను నిరుపేద అని భర్త కూడా చనిపోయాడని ఇండ్లలో పని చేసుకుంటూతనకుటుంబాన్నిపోషించుకుంటున్నానని తన పిల్ల పెళ్లి కోసం దాచుకున్న డబ్బులతోఇల్లుకట్టుకుంటున్నానని దయచేసి ప్రభుత్వ పరంగా అయినా లేక దాతలు ఆయన తమకు సహాయం చేయాలని తమ ఇంటి పైకప్పు పని చేయించుకుంటానని దండం పెట్టి మీడియా మిత్రులను కోరిన ఎల్లికల్ తండకు చెందిన సభావాత్ కిరి వైఫ్ ఆఫ్ సభావాత్ గుండియా.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పేదలకు లబ్ది చేకూరుస్తున్నాం

**- ఇన్చార్జి ప్రణవ్..**
**జమ్మికుంట, జులై 18( మన వార్త ప్రతినిధి):**
జనాల సమస్యలు పట్టించుకోవడానికి సమయం లేదు కానీ,నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ను అవుతానని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకుంటూ,ఆ గన్ను ప్రజలపై గురి పెట్టడానికి తిరుగుతున్నాడని కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.శుక్రవారం నాడు జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.జమ్మికుంట మండలానికి సంబంధించి 17 చెక్కులు,పట్టణానికి 18,వీణవంక మండలానికి సంబంధించి 26 మందికి 23 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని కోరారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళులో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో చేసి చూపెట్టామని,పదేళ్ళ అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే హుజురాబాద్ నియోజవర్గానికి నూతనంగా 8,700 రేషన్ కార్డులు ఇచ్చామని,12 వేల మందికి రేషన్ కార్డులో నెంబర్ ఆడిషన్స్ ఇచ్చామని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా,రైతు రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్,సన్నబియ్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటివి పథకాలు ప్రవేశపెట్టమని ఇది చరిత్ర మరువని నిజం అని అన్నారు.సమయానికి చెక్కులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని,వచ్చిన చెక్కులను ఎందుకు దాచిపెట్టుకుంటున్నాడనీ, ఏం నొప్పి వస్తుందని ప్రశ్నించారు.లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దని చెక్కులు వచ్చిన వెంటనే అందజేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో మండల పట్టణ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు, అభిమానులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల్లో గ్రూపులు ఉంటాయి..



**-జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**
**జమ్మికుంట, జులై 18( మన వార్త ప్రతినిధి):**
కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీలో గ్రూపులు ఉంటాయి కానీ ,భారతీయ జనతా పార్టీలో ఏ గ్రూపు ఉండదని, హుజురాబాద్ నియోజకవర్గం బీజేపీలో ఈ వర్గం ఆ వర్గమంటూ ఎలాంటి గ్రూపులు లేవని ఇదంతా తప్పుడు ప్రచారమని , పార్టీ శ్రేణులు ఇలాంటి విషయాలను , ప్రచారాలను నమ్మవద్దని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం రోజున జమ్మికుంటలో బిజెపి హుజూరాబాద్ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ నమ్ముకున్న పార్టీ సిద్ధాంతం కోసం నిస్వార్ధంగా, కమిట్మెంట్ తో పనిచేసే నాయకులు , కార్యకర్తలు కోట్లాదిమంది బిజెపిలో ఉన్నారని తెలిపారు. వ్యక్తి పూజ, గ్రూపులు బిజెపిలో అసలు ఉండవని , ప్రతి ఒక్కరు పార్టీ జెండా కిందే పనిచేస్తారన్నారు. పార్టీ సిద్ధాంతానికి వ్యతిరేకంగా పనిచేసే వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు. పార్టీ భావజాలానికి అనుగుణంగా , పార్టీ భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే వారికి బిజెపిలో తగిన గుర్తింపు ప్రాధాన్యత ఉంటుందన్నారు. కమిట్మెంట్ తో పనిచేసిన వారికి బిజెపిలో గుర్తింపు ఉంటుందని, వాళ్లకే పార్టీలో సమచిత స్థానం, పదవులు , పోటీ చేసే అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం బిజెపి కి కంచుకోటగా మారిందని, లోవడ జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికతో బిజెపి చరిత్ర సృష్టించిన విషయాన్ని ఎవరు మరిచిపోలేదన్నారు. కార్యకర్తల, నాయకుల సమిష్టి కృషి, కటోర శ్రమతో నాడు అధికార బీఆర్ఎస్ పార్టీ నీ బిజెపి దీటుగా ఎదుర్కొందని తెలిపారు. వందల కోట్లు ఖర్చుపెట్టిన, అధికార దుర్వినియోగానికి పాల్పడిన, కార్యకర్తలు నాయకులను ఎన్నో ఇబ్బందులు పెట్టిన గత కెసిఆర్ ప్రభుత్వానికి బిజెపి చుక్కలు చూపెట్టిందన్నారు. అలాంటి హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రస్తుతం గ్రూపు రాజకీయాలనీ తప్పుడు ప్రచారం చేస్తూ , కొంతమంది పార్టీ శ్రేణులను అయోమయానికి, గందరగోళానికి గురిచేయాలని ప్రయత్నించడం అవివేకమన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,జిల్లా కార్యదర్శులు సీ హెచ్ నర్సింహ రాజు,బింగి కర్నాకర్,జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిదులు మసాడి ముత్యం రావు,తుమ్మ శోభన్ బాబు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్,కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగూరి సమ్మిరెడ్డి,బీజేపీ సీనియర్ నాయకుడు జీడి మల్లేష్,ఎస్సి మోర్చ జిల్లా కార్యదర్శి రాకేష్ ఠాకూర్, మహిళ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి రామారెడ్డి,మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, కొలకాని రాజు,బైరెడ్డి రమణా రెడ్డి,తుర్పాటి రాజు,మాజీ సర్పంచులు రావుల సంపత్, బందారు తిరుపతి మరియు హుజురాబాద్ నియోజక వర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రముఖ కంపెనీ బ్రాండ్లతో నకిలీ ఎలక్ట్రికల్ గృహ పరికరాలు విక్రయిస్తున్న ఆరుగురు వ్యక్తులు అరెస్టు




**హనుమకొండ జులై 18 (మన వార్త ప్రతినిధి)**: వరంగల్, హన్మకొండ,కెయూసి పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రముఖ కంపెనీ బ్రాండ్లల్కైన పాలీకాబ్, వి.గార్డ్,గోల్డ్‌మెడల్,ఫీనోలెక్స్, చార్‌భుజా,యాంఖర్, లీగ్రాండ్ కంపెనీలకు సంబందించిన నకిలీ ఎలక్ట్రికల్ గృహోపకరణాలు విక్రయిస్తున్న అరుగురు వ్యక్తులను వరంగల్ టాస్క్ ఫోర్స్ మట్టెవాడ,కేయూసి,హన్మకొండ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు.అరెస్టు చేసిన నిందితుల నుండి సుమారు 32 లక్షల విలువగల నకిలీ ఎలక్ట్రికల్ గృహోపకరణాలు (కరెంటు వైర్లు, స్విచ్ బోర్డులు), ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలు పొనమారం చౌదరీ,వయస్సు 30,పెడగపల్లి డబ్బాలు,హన్మకొండ, రాజ్‌పురోహిత్ బీరుసింగ్, వయస్సు60,రామన్నపేట, వరంగల్,కాంతిలాల్,వయస్సు 34, పెగడపల్లి డబ్బాలు, హన్మకొండ.పురోహిత్ శ్రవణ్‌కుమార్,వయస్సు 28, హైదరాబాద్,పురోహిత్ భరత్‌కుమార్,వయస్సు 35, హైదరాబాద్,అమృత్ జైన్, వయస్సు 42,హైదరాబాద్‌కు చెందినవారిగా పోలీసులు గుర్తించారు.ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి సమాచారాన్ని వార్తాపత్రికలలో మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచురించడం ద్వారా ప్రజలకు నిజమైన ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి వీలు కల్పించాలని కూడా అభ్యర్థించారు.నిందితులను పట్టుకోవడంలో 32 ప్రతిభ కబరిచిన వరంగల్ ఏ.ఎస్పీ శుభం,టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్,హన్మకొండ ఏసిపి నర్సింహరావు,టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌స్పెక్టర్ సార్ల రాజు,కెయూసి, మట్టేవాడ,హన్మకొండ ఇన్స్‌స్పెక్టర్లు రవికుమార్,గోపి,శివకుమార్, ఎఎఓ సల్మాన్ పాషా,టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఆర్.ఎస్.ఐ భానుప్రకాశ్, ఏ.ఎస్.ఐలు రాజేశ్వరీ, ఉప్పలయ్య,కానిస్టేబుళు సురేష్, సురేందర్,సాంబరాజులను డిసిపి సలీమ అభినందించారు.

## వేములవాడ ఆలయ రహదారి విస్తరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్..



**వేములవాడ , జూలై 18 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వేములవాడ పట్టణంలోని రహదారి విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఉదయం పరిశీలించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ రహదారి విస్తరణ లో బాగంగా గుడి సమీపంలోని రోడ్డు వెంట ఉన్న పలు నిర్మాణాలను అధికారులు శుక్రవారం ఉదయం కూల్చి వేయిస్తుండగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.రోడ్డు విస్తరణలో భాగంగా కూల్చివేత పనులు చేపడుతున్నారు.కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న ఉస్మానియా యూనివర్సిటీ లీడర్



**-ఉస్మానియా యూనివర్సిటీ దివ్యాంగ జేఏసీ నాయకుడు మారవేణి చంద్రశేఖర్ యాదవ్.**
**ఇల్లంతకుంట జూలై 18 (మన వార్త ప్రతినిధి):**
వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం కరీంనగర్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో విడుదలైన స్పెషల్ డిఎస్సి,2024 నోటిఫికేషన్ లో ప్రత్యేక విద్య ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ ప్రక్రియ ఆర్.పి.డబ్ల్యు.డి చట్టం,2016.ఆర్.టి.ఈ చట్టం,2009,మరియు సుప్రీంకోర్టు తీర్పును విస్మరించినట్టుగా కనిపిస్తోంది అని తెలియజేశారు.మొత్తం 1,523 పోస్టులలో,797 ఎస్.జి.టి పోస్టులను 100 శాతం నియమించారు.స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 727 ప్రమోషన్ కోసం 70 శాతం (507) పోస్టులను ప్రమోషన్ కోటాకు కేటాయించి,కేవలం 30 శాతం (220) మాత్రమే నేరుగా భర్తీ చేయడం జరిగినది.స్కూల్ అసిస్టెంట్ పోస్టులను 100 శాతం నియమిస్తే ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులకు విద్యను దూరం చేసే ప్రయత్నం ఉంది కాబట్టి ఇట్టి విషయాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులకు మరియు వీరికి బోధించే ప్రత్యేక శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయ అభ్యర్థులకు సరైన న్యాయం జరిగే దిశగా కృషి చేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు.

## వృద్ధురాలిపై ఊర కుక్కల దాడి మెదక్ ఆస్పత్రికి తరలింపు



**చిన్న శంకరంపేట జూలై 18 (మన వార్త ప్రతినిధి నరేందర్)** ఇంటి ముందు కూర్చున్న వృద్ధురాలపై పూర కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన చిన్న శంకరంపేట మండలంలోని మదూరు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది, గ్రామానికి చెందిన ఎండల బాగమ్మ ఇంటి ముందు కూర్చోగా కుక్కలు దాడి చేయడంతో కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి, గమనించిన కుటుంబ సభ్యులు మెదక్ ఆస్పత్రికి తరలించారు, బాగమ్మ ప్రస్తుతం మెదక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు, మధుర్ గ్రామంలో ఊర కుక్కల దాడిలో బాగమ్మ గాయపడడంతో గ్రామంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు, అధికార స్పందించి ఊర కుక్కల నిర్మూలన చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## గణితంపై పట్టు సాధించి మంచి ఫలితాలు సాధించండి



**-కలెక్టర్ ఆదర్శ్ సురభి..**

**పెబ్బేరు.జులై18 (మనవార్త ప్రతినిధి)**
విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరచుకుని అందుకు అనుగుణంగా మంచి ఫలితాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టర్ పెబ్బేరు మండలంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ గణితంపై పట్టు సాధించేందుకు సులభమైన ఫార్ములాలు, స్మార్ట్ ట్రిక్స్ నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరచుకుని మంచి ఫలితాలను సాధించాలని ప్రోత్సహించారు. అలాగే, విద్యాధికారులకు పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు అనుకూలమైన, ఆకర్షణీయమైన పాఠశాల వాతావరణం కల్పించాలన్నారు. అదేవిధంగా. పెబ్బేరు లోని వెనకబడిన కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ మౌలిక వసతులను. విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వసతి గృహంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, తహసిల్దార్ మురళి, ఎంపీడీవో, ఏఎంఓ మహానంది. ఉపాధ్యాయులు. ఇతర సిబ్బంది తదితరులుఉన్నారు.

## ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి



**-సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ భాస్కరరావు..**

**-ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేపట్టాలి..**

**-మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం రోజు మోటకొండూర్ మండల లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇండ్లు నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేసుకోవాలన్నారు. స్లాబ్ దశ పూర్తి అయిన మిగిలి ఉన్న పనులు కూడా పూర్తి చేసుకుంటే వెంటనే డబ్బులు పడతాయని అన్నారు. తొందరగా నిర్మాణాలు పూర్తి అయితే తొందరగా గృహప్రవేశం చేసుకోవచ్చున్నారు. గ్రామంలో ఇసుక , మట్టి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. లబ్ధిదారులకు ఇసుక , మట్టి కొరత లేకుండా సరఫరా చేయాలని తహసిల్దార్ , ఎంపీడీవోలకు ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వారికి ప్రతి సోమవారం వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం కింద అందిస్తున్న భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం మంచి రుచికరమైన భోజనం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. తదుపరి పాఠశాల ప్రిన్సిపాల్ , సిబ్బందితో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలోఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని , విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు ఏర్పాటు చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణత అయ్యే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యం పి డి ఓ నాగదివ్య , యం పి ఓ , హౌసింగ్ ఏ ఈ , సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థి కనపడుట లేదని పోలీసులకు పిర్యాదు



**జహీరాబాద్, జులై 18 (మన వార్త)**: మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ నంబర్ 3 పాఠశాల విద్యార్థి కనపడుట లేదని ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కె వెంకట స్వామి గౌడ్ జహీరాబాద్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు ఎస్ఐ కె వినయ్ కుమార్ పేర్కొన్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కె ఇమ్మానియల్ తండ్రి రవికుమార్ అనే విద్యార్థి ప్రభుత్వ బాలుర వసతి గృహం జహీరాబాద్ లో ఉంటూ నంబర్ 3 పాఠశాలలో చదువుతున్నాడు. విద్యార్థి హాస్టల్ లో అనుమతి తీసుకుని ఇంటికి వెళ్లి వచ్చి, భాగారెడ్డి పల్లిలో ఉంటున్న తన పిన్ని ఇంటి నుండి సోమ, మంగళ, బుధవారం పాఠశాలకు వచ్చాడు. తేది 17 న పాఠశాలకు వచ్చి మధ్యాహ్నం బయటకు వెళ్ళిపోయాడు. సాయంత్రం ఇంటికి కానీ, హాస్టల్ కు కానీ వెళ్ళలేదు. ఇమ్మానియల్ తల్లి తండ్రులు ఇచ్చిన సమాచారం మేరకు ప్రధాన ఉపాధ్యాయుడు విద్యార్థి తప్పిపోయిన విషయాన్ని పోలీసులకు పిర్యాదు చేశాడు. ఇట్టి ఫిర్యాదును తీసుకుని కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ ప్రకటనలో తెలిపారు.

## లింగంపేట ఎస్సీ కాలనీ ప్రైమరీ స్కూల్ లో బోనాల పండగ



**చందుర్తి మండలం జూలై 18 ( మన వార్త ప్రతినిధి)**
తెలంగాణ సంస్కృతిలో భాగమైన బోనాల ఉత్సవాన్ని శుక్రవారం చందుర్తి మండలం లింగంపేట ఎస్సీ కాలనీ ప్రైమరీ స్కూల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఆకుల రజిత మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల చిన్ననాటి నుంచే విద్యార్థిని విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కలుగుతుందని అన్నారు. విద్యార్థినిలు బోనాలు ఎత్తుకొని, విద్యార్థులు పోతరాజుల విన్యాసాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. పాఠశాల నుంచి బోనాలు తీసుకొని పోచమ్మ గుడి వద్ద బోనం సమర్పించారు. ఆషాడ మాసం పురస్కరించుకొని విద్యార్ధినిలు గోరింటాకు ఉత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యా వాలంటరీ మౌనిక, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి పార్కింగ్ కార్మికుడు మహేష్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**-సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 18 / మన వార్త జిల్లా ప్రతినిధి**
భువనగిరి పట్టణ శివారులోని స్వర్ణ గిరి దేవాలయంలో పార్కింగ్ సెక్షన్ కార్మికుడైన మహేష్ పై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి , మహేష్ కు తగిన న్యాయం చేయాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గురువారం మధ్యాహ్నం పార్కింగ్ వద్ద పని చేస్తున్న మహేష్ , కారు పార్కింగ్ కొరకు డబ్బులు అడుగగా , కారులోని వారు దిగి మమ్మల్ని డబ్బులు అడుగుతావా అని భూతులు తిడుతూ , విచక్షణ కోల్పోయి , మహేష్ పై దాడి చేసి , విపరీతంగా కొట్టడం దారుణమని ఆయన అన్నారు. మహేష్ చెవి భాగంలో దెబ్బలు తగలడంతో , ప్రస్తుతం మహేష్ చెవులు వినబడడం లేదని డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు పంపించారని ఆయన అన్నారు. తండ్రి లేని బీదవాడైన మహేష్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని , మహేష్ కు తగిన న్యాయం చేయాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.

## గండ్రపల్లి పాక్స్ ఛైర్మెన్ ను పరామర్శించిన ప్రణవ్




**జమ్మికుంట, జులై 18(మనవార్త)**
జమ్మికుంట మండల పరిధిలోని గండ్రపల్లి పాక్స్ ఛైర్మెన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు ప్రమాదవశాత్తూ గాయపడగా చికిత్స పొందుతున్న ఆయన్ను శుక్రవారం హన్మకొండలోని రోహిణి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.అనంతరం ఆయనకు అందుతున్న చికిత్స గురించి డాక్టర్లను అడిగి తెలుసుకొని,మెరుగైన చికిత్స అందించాలని కోరారు.అయన వెంట జమ్మికుంట మండల అధ్యక్షుడు పరుశురాం రావు,హుజూరాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్,పాక్స్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు.